క్లుప్తంగా

కోనో కార్పస్ చెట్లను తొలగించాలి

వర్ని: చందూర్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ఉన్న కోనో కార్పస్ చెట్లను తొలగించాలని ఎంపీవో మధురిమ, జీపీ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కు బీజేపీ నాయకులు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈచెట్ల మూలంగా శ్వాస కోశ వ్యాధులు, చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, వీధి దీపాల వెలుతురు రోడ్డుపై పడడం లేదని వినతిపత్రంలో పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



బోధన్: కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను నిరసిస్తూ బుధవారం పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో వామపక్ష పార్టీల నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉందని విమ ర్శించారు. వ్యవసాయం, విద్యా, వైద్యారోగ్య ముఖ్య శాఖలకు నిధులు కేటాయిస్తూ.. సవరణ బడ్జెట్ ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. వామపక్ష కార్మిక సంఘాల డివిజన్ ప్రతినిధులు మల్లేష్, వరదయ్య, శంకర్ గౌడ్, నాయ కులు సాయిలు, వినోద్, రాజ్‌కుమార్, లక్ష్మణ్ గౌడ్, ఇర్షాద్, అంజాద్, శాంతాబాయి తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలి

పెర్కిట్(ఆర్మూర్): విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఎంఈవో రాజా గంగారాం సూచించారు. ఆర్మూర్ మండలం ఇస్సాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంఈవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి భవిష్యతును ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీశ్వర్, శ్రీనివాస్, కృష్ణా రెడ్డి, చిన్నయ్య, రాము, అరుంధతి, అర్పిత, కృష్ణ చైతన్య, పుష్ప, అనసూయ పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారించాలి



ఆర్మూర్‌టౌన్: సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ప్రజలు నివారించాలని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ శ్రమించాలని సూచించారు. పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమం ప్రారంభించి పర్యవరణంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, వివిధ పాఠశాలల హెచ్‌ఎం వనజ, లక్ష్మీనర్సయ్య, గంగాధర్, సానిటరి ఇన్‌స్పెక్టర్ గజానంద్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి వినియోగాన్ని అరికట్టాలి



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ జీపీ కార్యాలయంలో గంజాయి వినియోగాన్ని అరికట్టడానికి పోలీసులు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏఎస్ఐ చిన్నయ్య మాట్లాడుతూ యువత భవిష్యతును నాశనం చేస్తున్న గంజాయి అక్రమ రవాణాను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. గంజాయి రవాణ సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆలూర్ మండల అధ్యక్షుడు విజయ్, కార్యదర్శి రాజ లింగం, కారోబార్ సంతోష్, కాంగ్రెస్ నాయకులు సంజీవ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

బోధన్: టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ముమ్మరంగా జరుగుతోంది. టీఎస్ యూటీఎఫ్ బలపర్చిన టీపీటీఎఫ్ (తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్) ఎమ్మెల్సీ టీచర్స్ నియోజకవర్గ అభ్యర్థి అశోక్‌కుమార్ యెర్రగుంటకు మద్దతుగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి యానం విజయ్‌కుమార్, టీపీటీఎఫ్ ప్రతినిధి చంద్రశేఖర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణ కేంద్రంలో బుధవారం పలువురు ఉపాధ్యాయులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు అశోక్ కుమార్‌కు వేయాలని కోరారు. ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం బోధన్ శాఖ ప్రతినిధులు, సభ్యులు తుకారాం, మారుతి, విఠల్, గంగాధర్, విజయ్‌కుమార్, అంతేశ్వర్, మాధవరావు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలి



రుద్రూర్‌లో శివాజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



సుద్దులంలో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో హిందూ సంఘాల సభ్యులు శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలు చోట్ల రక్తదానం శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ ధర్మ పరిరక్షణకు శివాజీ ఎనలేని కృషి చేశారన్నారు. శివాజీ చేసిన సేవలు, పోరాటాలను వివరించారు. యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కోటగిరి మండలం సుద్దులం గ్రామంలో శివాజీ మహరాజ్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. – సాక్షి నెట్ వర్క్



ఎడపల్లి: రాణాకలాన్‌లో



బోధన్‌టౌన్ : అంబేద్కర్ చౌరస్తాలో ..



రెంజల్: హిందూవాహిని ప్రతినిధుల ఆధ్వర్యంలో..



బోధన్: సాలూర మండలంలోని ఖాజాపూర్‌లో..



ఆర్మూర్‌టౌన్: పట్టణంలో శివాజీ ఉత్సవ సమితి సభ్యుల ఆధ్వర్యంలో..



పెర్కిట్(ఆర్మూర్): అంకాపూర్‌లో హిందూ సేవా సమితి ఆధ్వర్యంలో..



వర్ని మండల కేంద్రంలో..



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో..



పోతంగల్ మండలం హంగర్గాలో..



వేల్పూర్: పడగల్‌లో ..



మాక్లూర్ మండల కేంద్రంలో..

బై బ్యాక్ ఒప్పందాన్ని ఉల్లంఘించిన సీడ్ ఆర్గనైజర్

పెర్కిట్(ఆర్మూర్): సీడ్ ఆర్గనైజర్ బైబ్యాక్ ఒప్పందాన్ని ఉల్లంఘించడంతో ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామానికి చెందిన జోరీగే నవీన్ అనే రైతు ఆందోళన చెందుతున్నాడు. జగిత్యాల జిల్లాకు చెందిన ఒక సీడ్ ఆర్గనైజర్ చేపూర్‌లో విత్తనోత్పత్తి మొక్కజొన్న సాగు చేయడానికి ఏజెంట్లను నియమించుకుని రైతుల ద్వారా సాగు చేయడానికి గతేడాది అక్టోబరులో బై బ్యాక్ ఒప్పందం కుదుర్చుకున్నాడు. క్వింటాల్‌కు రూ.3,500 ధర చెల్లిస్తానని రైతులతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. సీడ్ ఆర్గనైజర్‌ను నమ్మి గ్రామానికి చెందిన నవీన్ మూడు ఎకరాలు కౌలు తీసుకుని విత్తనోత్పత్తి మొక్కజొన్నను సాగు చేశాడు. సీడ్ ఆర్గనైజర్ సూచించిన విధంగా సస్యరక్షణ చర్యలు చేపట్టాడు. తీరా పంట చేతికి వచ్చాక సదరు సీడ్ ఆర్గనైజర్ ఒప్పందం ప్రకారం క్వింటాకు రూ.3,500 చెల్లించి పంటను కొనుగోలు చేయాల్సి ఉండగా ముఖం చాటేస్తున్నట్లు నవీన్ వాపోతున్నాడు. ఈ విషయమై ఫోన్ ద్వారా నిలదీయగా ఎవరితో చెప్పుకుంటావో చెప్పుకోమని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నట్లు నవీన్ ఆరోపించారు. సీడ్ ఆర్గనైజర్ నిర్వాకంతో విత్తనోత్పత్తి పంటను అమ్ముకోలేక, కౌలు డబ్బులు చెల్లించలేక తీవ్రంగా నష్టపోతున్నట్లు నవీన్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. వ్యవసాయ శాఖ అధికారులు జోక్యం చేసుకుని తనకు న్యాయం చేయించాలని రైతు కోరుతున్నాడు.



సాగు చేసిన మొక్కజొన్న పంట వద్ద నవీన్

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మాక్లూర్: సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితుడికి బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. గుత్ప గ్రామానికి చెందిన రవీందర్‌గౌడ్‌కు మంజూరైన రూ.36,000 సీఎంఆర్ఎఫ్ చెక్కును నాయకులు అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంట చిన్నయ్య, భూమేశ్వర్, హైమద్, భూమన్న, సంజీవ్, అశోక్, నాగు, శోభన్, సతీష్, సాయిలు, రాజేశ్వర్, స్వామి పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ప్రణాళికతో చదివితేనే చక్కని ఫలితాలు

రెంజల్(బోధన్): ప్రణాళికతో చదివితేనే పరీక్షల్లో చక్కని ఫలితాలు లభిస్తాయని వక్తలు పేర్కొన్నారు. భయాందోళన చెందకుండా పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. రెంజల్‌లోని పీఎంశ్రీ హైస్కూల్‌లో బుధవారం పదోతరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలుతో పాటు పాఠశాల వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో ఆంజనేయులు, పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శంకర్‌లు మాట్లాడుతు సమాజంలో గుర్తింపు చదువు ద్వారా లభిస్తుందన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, పాటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి కిషోర్‌కుమార్, వీరన్నగుట్ట హెచ్‌ఎం ఆశ్వర్, పీడీ కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు శంకర్

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి కృష్ణవేణి పాఠశాలలో బుధవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి స్కూల్స్, రెయిన్బో స్కూల్స్ చైర్మన్ షరీఫ్, డైరెక్టర్ బాలాజీ, ప్రిన్సిపల్ మహమ్మద్ మీన్హాజ్, డైరెక్టర్లు హరి, విజయ్ కర్తన్, నాగేశ్వర్ రావు, మోహిసిన్ తదితరులున్నారు.

వైభవంగా శివాజీ శోభాయాత్ర

బోధన్‌టౌన్(బోధన్): శివాజీ జయంతి సందర్భంగా బుధవారం రాత్రి హిందూవాహిని పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. రాకాసీపేట్ నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మేడ పాటి ప్రకాష్ రెడ్డి, నర్రా వెంకటేశ్వర్‌రావు, ఆర్ఎస్ఎస్ ఇందూర్ విభాగ్ ప్రచారక్, ప్రాంత బౌద్దిక్ ప్రముఖ్ చిరివేణి పుష్ప, హిందూ వాహిని జిల్లా ఉపాధ్యక్షులు పులి సాయిలు, యువకులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బోధన్‌లో శివాజీ విగ్రహంతో శోభాయాత్ర నిర్వహిస్తున్న నాయకులు

విద్యుత్ అధికారుల 'పొలం బాట'



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

కమ్మర్‌పల్లి: మండలంలోని నాగాపూర్ గ్రామంలో మంగళవారం విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమం చేపట్టారు. రైతులకు విద్యుత్ భద్రత, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి మోటార్ పంపు సెట్టుకు కెపాసిటర్ అమర్చుకోవాలని సూచించారు. రైతులు విద్యుత్ సరఫరా, కనెక్షన్‌కు సంబంధించి పనులు నేరుగా చేపట్టరాదని, ఏదైనా అవసరముంటే స్థానిక లైన్‌మెన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఆటోమేటిక్ స్టాటర్లను వెంటనే తొలగించాలన్నారు. ఐఎస్ఐ మార్కు గల సర్వీస్ వైరును వినియోగించడంతో పాటు, ఎర్తింగ్ తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డీఈ టెక్నికల్ ఆల్జాపూర్ రమేష్, ఏడీఈ వినోద్‌కుమార్, ఏఈ అన్నయ్య, ఎస్ఎల్ఐ నాగభూషణం, ఎల్ఐ రాజేష్, లైన్‌మెన్లు అప్సర్, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

■ నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని నిజామాబాద్ రోడ్ సైడ్, కమలా నెహ్రూ కాలనీ, కెనాల్ కట్ట, బృందావన్ టాకీస్ పరిధిలో గురువారం విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పాడుతుందని విద్యుత్ ఏఈ ఆశ్రితరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ లైన్ మరమ్మతుల్లో భాగంగా ఉదయం 9 గంటల నుంచి 12 గంటలకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

■ రేపు బోధన్‌లో కాలేయ వ్యాధి స్క్రీనింగ్ టెస్ట్

బోధన్: తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డు పర్సన్స్ అసోసియేషన్ అధ్వర్యంలో శుక్రవారం కాలేయ వ్యాధి సంబంధిత ఉచిత స్క్రీనింగ్ టెస్ట్ (ఫైబ్రో స్కానింగ్ క్యాంప్)శిబిరం నిర్వహించనున్నారు. పట్టణ కేంద్రంలోని దయానంద్ గోశాలలో ఉదయం 9 నుంచి సాయంత్రం 3 గంటల వరకు శిబిరం కొనసాగనుంది.రూ. 5 వేల విలువ గల స్కీనింగ్ టెస్ట్ ఉచితంగా చేయనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు సుదం మదన్‌మోహన్, జ్ఞానేశ్వర్, అద్దంకి ఉషాన్‌లు బుధవారం తెలిపారు. ఇతర వివరాలకు 7702557778, 8328195177, 9959224984 ఫోన్‌నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

■ 22న తాగు నీటి సరఫరాలో అంతరాయం

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలో ఈనెల 22న తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరాలో భాగంగా నీటి శుద్ధి కేంద్రం వద్ద మరమ్మతులు, క్లీనింగ్ పనులు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే 23 నుంచి నీటి సరఫరా యథావిధిగా చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

రెంజల్(బోధన్): ప్రభుత్వం చెల్లిస్తున్న చార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని తహసీల్దార్ శ్రావణ్‌కుమార్ సూచించారు. రెంజల్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాలను బుధవారం సందర్శించారు. కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రతి వారం మండలంలోని విద్యాలయాల్లో తనిఖీలు చేపడుతున్నట్లు వివరించారు. వసతి గృహంతో పాటు వంట గదిని తనిఖీ చేశారు. ప్రిన్సిపల్ నాజియా ఉన్నారు.

బాల్కొండ: మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంఈవో రాజేశ్వర్ పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు తదితరులున్నారు.



వంట గదిలో నిత్యావసరాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రావణ్ కుమార్

నాణ్యమైన భోజనం అందించాలి

వర్ని: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంపీడీవో వెంకటేష్ సూచించారు. బుధవారం మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రంలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.

ఆధ్యాత్మికం

■ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభం



బాల్కొండ: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలను బుధవారం వైభవంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహన్ని ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఆలయం వద్ద హోమం నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. ఉత్సవాలు ఈ నెల 23 వరకు కొనసాగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

■ ఘనంగా చక్రస్నానం

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం దేగాం గ్రామంలో శ్రీ లక్ష్మీ నారాయణ ఆలయంలో బుధవారం చక్రస్నాన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆదేశానుసారం స్వామి వారి సుదర్శన చక్రాన్ని అష్టబలి పీఠాలపై ప్రతిష్ఠించారు. అనంతరం వేద పండితుల మంత్రాల మధ్య ఆలయంలోని కోనేరులో స్వామివారి విగ్రహానికి చక్రస్నాన మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	నిదురించు జహాపనా(తెలుగు)-12.55 లైలా (తెలుగు)- 3.30 9.00 బ్రహ్మానందం(తెలుగు)-6.10 ఛావా(హిందీ)-9.15
స్క్రీన్-2	కెప్టెన్ అమెరికా - 10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-3	లైలా -10.20, 1.10, 7.00, 9.50 సంక్రాంతికి వస్తున్నాం -4.00
స్క్రీన్-4	తండేల్(తెలుగు) - 10.00, 1.05, 4.10, 7.15, 10.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఛావా(హిందీ)- 11.00, 1.40, 10.20 తండేల్(తెలుగు)-4.35, 7.30
స్క్రీన్-2	తండేల్(తెలుగు)-11.00,1.45,7.40, 10.20 -ఛావా(హిందీ)-4.30
స్క్రీన్-3	లైలా(తెలుగు)-10.45,1.45,7.35, 10.20 బ్రహ్మ ఆనందం(తెలుగు)- 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కెప్టెన్ అమెరికా(తెలుగు)-10.45, 7.20 లైలా(తెలుగు)-1.25 తండేల్(తెలుగు)-4.15, 10.00
స్క్రీన్-2	ఛావా(హిందీ)-10.00, 4.00, 10.25 కెప్టెన్ అమెరికా(3డీ తెలుగు)-1.20 తండేల్(తెలుగు)-7.25
స్క్రీన్-3	తండేల్(తెలుగు)-10.30 నిదురించు జహాపన(తెలుగు)-1.35 లైలా(తెలుగు)-4.10 ఛావా(హిందీ)-7.00 సనమ్ తేరి కసమ్(హిందీ)-10.20
స్క్రీన్ -4	తల(తెలుగు)-10.55 సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-1.35, 7.40 - బ్రహ్మ ఆనందం(తెలుగు)-4.35 లైలా(తెలుగు)-10.40

లలితామహల్	తండేల్(తెలుగు)
దేవి	లైలా (తెలుగు)
నటరాజ్	ఛావా(హిందీ)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	89,400	వెండి(కిలో)	1,02,000
22 క్యారెట్స్	82,510	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	180	మటన్	800

సంక్షిప్తం

'అసెంబ్లీ, రాజ్యసభల్లో పెట్టుబడిదారుల పెత్తనం'

ఆర్మూర్‌టౌన్ : అసెంబ్లీ, రాజ్యసభల్లో పెట్టుబడిదారుల పెత్తనమే ఉందని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ అన్నారు. పట్టణంలోని మెడికల్ భవన్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డీఎస్పీ అభ్యర్థి మందజ్యోతి వైద్యురాలిగా సేవలందిస్తున్నారు. డీఎస్పీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ స్టడీ టూర్‌లో విద్యార్థులు



బోధన్: పట్టణంలోని రాకాసీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ) ఉపాధ్యాయుల బృందం, విద్యా ర్థులతో కలిసి ఎడ్యుకేషన్ స్టడీ టూర్‌కు బుధవారం వెళ్లారు. హైదరాబాద్‌లోని నెహ్రూ జూపార్కు, గో ల్కొండ కోట, సాలార్ జంగ్ మ్యూజియంను సందర్శించారు. పురాతన కట్టడాల చారిత్రిక విశేషాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని వినతి

ఆర్మూర్‌టౌన్ : వచ్చేనెలలో రంజాన్ మాసం ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు జహీర్ అలీ అన్నారు. ఈమేరకు పట్టణంలోని విద్యుత్ శాఖ డీఈ కార్యాలయంలో ఏడీ కృష్ణకు ఎంఐఎం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఇంటర్నల్ మార్కుల పరిశీలన

బాల్కొండ: పదో తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల జాబితా పరిశీలన కోసం బాల్కొండ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు ఎంఈవో రాజేశ్వర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో మోడల్ పాఠశాలలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్నల్ మార్కుల జాబితాను పరిశీలించారు. ఈ మార్కుల పరిశీలన ద్వారా విద్యార్థుల సామర్థ్యాలను అంచనా వేయవచ్చన్నారు. హెచ్‌ఎంలు ప్రశాంత్, రాజేంద్రకుమార్, బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'పది' అంతర్గత మార్కుల మూల్యాంకనం పరిశీలన

ఆర్మూర్: పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో గల చీమన్‌పల్లి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో పదో తరగతి అంతర్గత మూల్యాంకనంను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ పరిశీలించారు. విద్యార్థుల అంతర్గత మార్కుల వెరిఫికేషన్ వివిధ విషయాల్లో నిర్వహించబడింది. కార్యక్రమంలో లక్ష్మణ్, రాజ్ కుమార్, భాజన్న సబ్జెక్టుల వారీగా వెరిఫికేషన్ నిర్వహించారు. కార్యాక్రమంలో ప్రిన్సిపల్ సోమ్లా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగించాలి

కమ్మర్‌పల్లి: విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను కొనసాగించాలని ఎస్సై అనిల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పద్మశాలీ కల్యాణ మండపంలో నిర్వహించిన శ్రీభాషిత జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమానికి ఎస్సై ముఖ్య అతిథిగా మాట్లాడారు.

అధికారులతో సమీక్ష సమావేశం

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలంలోని ఆయా శాఖల అధికారులతో ఎంపీడీవో రాజశ్రీనివాస్ సమీక్ష నిర్వహించారు. నర్సరీల సంరక్షణ, షెడ్‌నెట్‌ల ఏర్పాటు, గతంలో నాటిన మొక్కల సంరక్షణ, ఈజీఎస్ పనుల నిర్వహణ, జీపీల వందశాతం పన్ను వసూలు, శానిటేషన్, దోమల నిర్మూలన, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు.